RELEASED FROM
**CPI(M) State Committee Office**
H.No. 27-30-3, CPI(M) State Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**10 వామపక్ష పార్టీలు**

ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది : 17.07.2015
విజయవాడ

# మున్సిపల్ కార్మికులపై ప్రభుత్వ దౌర్జన్యాన్ని ఖండించండి.
## - వామపక్షాలు

గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె ఎడల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడాన్ని వామపక్షాలు ఖండిస్తున్నాయి. న్యాయమైన కోర్కెలను పరిష్కరించకపోగా ఆందోళనలో వున్న మున్సిపల్ కార్మికులను కొట్టి, మూకుమ్మడిగా ఈరోజు విజయవాడలో అరెస్టులు చేయడాన్ని వామపక్ష పార్టీలు ఖండిస్తున్నాయి. అరెస్టు చేసిన వేలాదిమందిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. వెంటనే కార్మిక సంఘాల సంప్రదింపులు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాయి.

ఈ రోజు ప్రభుత్వ దౌర్జన్యకాండవల్ల తొక్కిసలాటలో అనేకమంది కార్మికులకు, మహిళలకు గాయాలై ఆసుపత్రుల పాలయ్యారు. శాంతియుతంగా జరుగుతున్న సమ్మెను ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడానికి పూనుకోవడాన్ని వామపక్షాలు ఏకోన్ముఖంగా ఖండిస్తున్నాయి. గతంలో ప్రభుత్వం చేసిన వాగ్దానం మేరకు వేతనాలు పెంచాలని కార్మికులు కోరడం అన్ని విధాలా సమర్థనీయం. అలాగే రెగ్యులరైజేషన్ సమస్యను పరిష్కరిస్తానని ప్రభుత్వం ప్రకటించిన దాన్ని మాత్రమే కార్మికులు అమలుచేయాలని కోరుతున్నారు. పారిశుద్ధ్యాన్ని కాపాడటంలో ముఖ్యపాత్ర వహిస్తున్న కార్మికుల ఎడల ప్రభుత్వ వైఖరి అత్యంత బాధ్యతారహితంగా వున్నది. ఈ వైఖరిని వామపక్షాలు ఖండిస్తున్నాయి. ఇప్పటికైనా మించిపోయింది లేదు. సంప్రదింపులద్వారా సమస్యలను పరిష్కరించడం సముచితంగా వుంటుంది. ఉద్యమం మరింత తీవ్రతరం కాకముందే సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాయి.

**సిపిఐ(యం)** **సిపిఐ** **సిపిఐ (యంఎల్) న్యూడెమోక్రసీ** **యంసిపిఐ(యు)**

**సిపిఐ (యంఎల్) న్యూడెమోక్రసీ** **సిపిఐ (యంఎల్)** **సిపిఐ (యంఎల్) లిబరేషన్**

**ఆర్ఎస్‌పి** **ఫార్వర్డ్‌బ్లాక్** **ఎస్‌యుసిఐ(సి)**